సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 29 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 14



## జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్లో 6294 హనుమకొండలో 7741 కేసులు పరిష్కారం




2 లో



### సీఎంఆర్‌లో మాయాజాలం

### ఉమ్మడి జిల్లాలో కోట్లాది రూపాయల ధాన్యం మాయమైనట్లు అధికారుల నిర్ధారణ

# మిల్లర్లు మింగేశారు!

### సర్కారు ధాన్యంతో రైస్ మిల్లర్లు వ్యాపారం

### ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి గింజ కూడా డెలివరి చేయని కొన్ని రైస్ మిల్లులు

### అధికారుల పర్యవేక్షణా లోపంపై తీవ్ర విమర్శలు

### గత వానకాలం ధాన్యానికి ఈనెలాఖరు వరకు డెడ్ లైన్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 28: మర ఆడించి బియ్యాన్ని ఇవ్వా ల్సిన రైస్ మిల్లులు ఆ ధాన్యాన్ని మింగేశాయి. ధనంగా మార్చుకుని తనిఖీకి వెళ్లిన అధికారులకు ఖాళీ మిల్లులు చూపించాయి. ఉమ్మడి జిల్లాలో సీఎంఆర్‌లో మిల్లర్ల చేతివాటం స్పష్టమైంది. గడువు దాటిన బియ్యం ఇవ్వని రైస్ మిల్లులను అధికారులు పరిశీలించగా బియ్యం గింజ కూడా లేకుండా తరలించినట్లు తేలింది. లెక్క ప్రకారం సర్కారుకు ఇవ్వాల్సిన మెట్రిక్ టన్నుల కొద్ది ధాన్యాన్ని ధనంగా మార్చుకున్నాయి. పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈనెల 20 వ తేదిన దాడులు చేశారు. మూడు జిల్లాలో 27.16 కోట్ల ధాన్యం లేదని గుర్తించారు. అదేవిధంగా మిగతా 2లో..

---

## నేషనల్ హైవే పనులకు గుట్ట నుండి మట్టి తరలింపు

ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదను కోల్పోతున్నామని గ్రామస్థుల ఆవేదన

గత నాలుగు నెలలుగా సాగుతున్న మట్టి తవ్వకాలు

మట్టి తరలింపు కోసం అనుమతులను ఇచ్చామంటున్న సంబంధిత అధికారులు

2 లో



## మండలంలో సైబర్ కలకలం

యూనియన్ బ్యాంక్ పేరుతో సైబర్ మోసం

బ్యాంకు పేరుతోనే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు

ఇదే గ్రూపులో ఆధార్ అప్డేట్ పేరుతో లింక్ వేసిన నేరగాళ్లు

లింకు ఓపెన్ చేసిన వ్యక్తి ఎకౌంట్ నుండి డబ్బు మాయం

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు

దర్యాప్తు చేపట్టిన పోలీసులు




2 లో



### చేనేత సహకార సంఘం మహాసభలో

## మాటల యుద్ధం

పరస్పర దూషణలతో వేడెక్కిన సభ

నియంతలా వ్యవహరిస్తున్న పాలకవర్గం

ఎమ్మెల్యే ముందే పాలకవర్గంపై సంఘ సభ్యుల ఆరోపణలు

8 లో

# మండలంలో సైబర్ కలకలం




గణపురం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: యూనియన్ బ్యాంక్ పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్ లో యూనియన్ బ్యాంక్ ఆధార్ అప్డేట్ అనే ఒక లింకు రాగా దాన్ని క్లిక్ చేసిన వ్యక్తి ఎకౌంట్ నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు మాయమయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళితే మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణస్వామి అనే వ్యక్తి ఎకౌంట్ లో సుమారు రెండు లక్షలకు పైగా ఉన్నాయి. శనివారం ఉదయం ధర్మ రావు పేటకు చెందిన వాట్సాప్ గ్రూపు పేరు యూనియన్ బ్యాంకు పేరుతో ఉండడంతో పాటు అదే గ్రూపులో శనివారం ఉదయం 7 గంటల 23 నిమిషాలకు యూనియన్ బ్యాంకు ఆధార్ అప్ డేట్ అనే లింకు వచ్చింది దీంతో ఇదే గ్రూపులో ఉన్న ధర్మ రావు పేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణస్వామి ఆ లింకును క్లిక్ చేసిన వెంటనే అతని సెల్ ఫోన్ మొత్తం హ్యాంగ్ అయింది వెంటనే రూ. 80 వేలు అకౌంట్ నుంచి కట్ అయినట్టు మెసేజ్ వచ్చింది. అప్పటికే కృష్ణస్వామి మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లి ఆపరేటింగ్ సిస్టం కూడా పనిచేయకుండా పోయింది. కుమారస్వామి ఎకౌంట్ లో సుమారు రెండు లక్షల ఇరవై వేలకు పైగా ఉన్నట్లు సమాచారం వెంటనే బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సెల్ఫోన్ హ్యాంగ్ కావడం వల్ల మొత్తం ఎకౌంట్ లో డబ్బులు మొత్తం పోయి ఉంటాయనె అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని పలు గ్రూపుల్లో యూనియన్ బ్యాంకు తో ఎలాంటి లింకు వచ్చినా ఓపెన్ చేయద్దని పలువురు పోస్టులు పెట్టారు.

# మిల్లర్లు మింగేశారు!

మొదటి పేజీ తరువాయి..

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో ని రైస్ మిల్లుపై అధికా రులు దాడులు చేయగా సుమారు 3 కోట్ల ధాన్యం లేదని అధికారులు గుర్తించారు. మిల్లర్ల పై కేసు నమోదు చేశారు అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్ ) ఇవ్వడంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తున్నా రు. ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించినా వారు మొండి కేస్తున్నా రు. పౌర సరఫరాల శాఖలోని కొందరు అధికారుల సహకారంతో పలువురు మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం నుంచి ధాన్యం పొంది కస్టమ్ మిల్లింగ్ రైస్ ను డెలివరి చేయడం లేదు. అయినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.గత వానకాలం ధాన్యం పొందిన రైస్ మిల్లర్లు ఈ నెలాఖరు వరుకు సీఎంఆర్ డెలివరి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. మరి కొద్ది రోజుల్లో ఈ డెడ్ లైన్ ముగిసి పోనుండగా ఉమ్మడి జిల్లాలో కొందరు మిల్లర్లు ఇప్పటి వరకు సీఎంఆర్ డెలివరి చేయడం మొదలు పెట్టలేదు. డెలివరీ శాతం జీరో ఉన్న మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన గత వాన కాలం ధాన్యం నిల్వలు అసలు ఉన్నాయా లేవా అనేది చర్చనీయాంశంగా మారింది.

### గడువు సమీపిస్తున్నా....

గడువు సమీపిస్తున్నా ఉమ్మడి జిల్లా కొన్ని రైస్ మిల్లుల నిర్వాహకులు సీఎంఆర్ ఇంకా డెలవరీ చేయడం ప్రారంభించ లేదు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట లోని ఒక అగ్రో ప్రొడకట్స్ రైస్ మిల్లు నిర్వాహకులు పొందిన 799 టన్నుల ధాన్యం ద్వారా 535.080టన్నులు, నెక్కొండ మండలంలో మరో మోడ్రన్ రైస్ మిల్లు నిర్వహకులు పొందిన 899.68 టన్నుల ధాన్యానికి 602.786 టన్నులు, సంగెం మండలంలో మరో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు 418 టన్నుల కు 280.495 టన్నుల సీఎంఆర్ డెలివరి చేయాల్సి ఉంది. ఈ నెలాఖరులో గడువు ముగుస్తున్నా మీరు ఒక్క టన్ను కూడా సీఎంఆర్ డెలివరి చేయలేదు. తక్కువ శాతం డెలివరి ఉన్న మిల్లర్లపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం పై పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### పర్యవేక్షణా లోపంపై తీవ్ర విమర్శలు...

వరంగల్ జిల్లాలో గత ఏడాది రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన 56,967 టన్నుల వానకాలం ధాన్యాన్ని వంద రైస్ మిల్లులకు సీఎంఆర్ కేటాయించారు. మిల్లుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని మార్పిడి చేసి ప్రభుత్వానికి నిర్దేశించిన గడువు ఈ నెలఖరు వరకు ముగుస్తున్నప్పటికి ఇప్పటి వరకు సుమారు 75 శాతం అంటే 28,729 టన్నుల సీఎంఆర్ మాత్రమే డెలివరి చేశారు. ఇంకా 9,491 టన్నుల సీఎంఆర్ ను రైస్ మిల్లర్లు డెలివరి చేయాల్సి ఉంది.

# ఐదేళ్ల బాలుడు కిడ్నాప్



కాజీపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ లోని కరీమాబాదాకు చెందిన షేక్ కౌసర్ మసూద్ దంపతులకు ఇద్దరు కుమారులు, వీరు రోజువారి కూలీ అనగా... ఏ పని దొరికితే ఆ పని ఎక్కువగా వీధి అల్పాహారాల బండి (హోటల్స్)లో పని చేస్తుంటారు. ఈ క్రమంలో జనగామలో పని ఉందని తెలిసి జనగామ కు వెళదామని కాజీపేట రైల్వే స్టేషన్ కు రాగా జనగామకు ఇప్పుడు రైలు లేవు అని తెలుసుకొని మరుసటి రోజు వెళదామని ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య ఇప్పుడే వెళదామని గోడవపడుతూ ఉన్న సమయంలో మసూద్ భార్య కౌసర్ కోపంతో వెళుతుంటే ఆమెను ఆపే ప్రయత్నంలో పక్కనే ఉన్న ఇంకో ముస్లిం దంపతులకు వీరి పెద్ద కుమారుడైన ఐదు సంవత్సరాల అయాన్ ను వారికి అప్పగించి భార్య కోసం భర్త వెళ్లాడు. భార్యను తీసుకువచ్చిన మసూద్ కి వారి కుమారుడు ఐదు సంవత్సరాల అయాన్ మరియు ఆ ముస్లిం దంపతులు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారిని అడగగా... ఒక ఆటోలో వెళ్లినట్లు చెప్పారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కాజీపేట పోలీసులకు తెలపగా తల్లి కౌసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్లో

# 6294 హనుమకొండలో 7741 కేసులు పరిష్కారం

వరంగల్ లీగల్: సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ (సూర్య )జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో 6294 కేసులు, హనుమకొండ జిల్లాలో 7741 కేసులు పరిష్కరించినట్లు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మల గీతాంబా, హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి అపర్ణాదేవి శనివారం తెలిపారు. వరంగల్ జిల్లాలో 9 పరిష్కార బెంచ్ లను ఏర్పాటు ద్వారా సివిల్ కేసులు 106, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు 66 పరిష్కారం కాగా ఇందులో ఆయా బాధిత కక్షిదారులకు బీమా సంస్థలు3 కోట్ల 54 లక్షల 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాయన్నారు. అలాగే క్రిమినల్ కేసులు 3771 అలాగే బ్యాంకు ఫ్రీ లిటిగేషన్ కేసులు 40 పరిష్కారం కాగా ఆయా రుణగ్రస్తులు బకాయి పడిన 56 లక్షల 22 వేల 981 రూపాయలను చెల్లించారని అన్నారు.

అలాగే ఎలక్ట్రిసిటీ ఫ్రీ లిటిగేషన్ కేసులు 2311 పరిష్కరించారని తెలిపారు. అలాగే హనుమకొండ జిల్లాలో 8 పరిష్కార బెంచ్ లను ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 7741 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు 7, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు 67 పరిష్కారం కాగ 3 కోట్ల 50 లక్షల75 వేల రూపాయలను ఆయా భీమా సంస్థలు బాధిత కక్షిదారులకు నష్టపరిహారంగా చెల్లించాయని తెలిపారు.అలాగే క్రిమినల్ కేసులు 7625, అలాగే బ్యాంకు ఫ్రీ లిటిగేషన్ కేసుల్లో ఆయా రుణగ్రస్తులు తమ బకాయిలను 46 లక్షల 25వేల 562 రూపాయలను బ్యాంకులకు చెల్లించారని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అదనపు జిల్లా న్యాయమూ ర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థ కార్యదర్శులు, న్యాయమూర్తుల యం.సాయి కుమార్, జె.ఉపేందర్ రావు, ఇరు జిల్లాల మెజిస్ట్రేట్ లు హనుమకొండ జిల్లాఅడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,మామునూరు ఏసిపి తిరుపతి, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ లయన్స్ వినూత్న క్లబ్ ఆధ్వర్యం లోఅధ్యక్ష కార్యదర్శులు జయశ్రీ, డేవిడ్ రాజ్ కుమార్, కోశాధికారి దయాన్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందించారు.

## చిన్న కాళేశ్వరం నుండి మల్హర్ కు నీటిని తరలించేందుకు

# సాధ్య సాధ్యాలను ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మల్హర్, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా బొగ్గులవాగు ప్రాజెక్ట్ నీటిని నింపేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలిం చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శనివారం మలహార్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పాత రుద్రారం ఊర చెరువు విస్తరణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఊర చెరువు నుండి బొగ్గులవాగు ప్రాజెక్ట్ కు అనుసంధానం





చేస్తూ నీటిని తరలించేందుకు ఇరిగేషన్, అటవీ, రెవెన్యూ అధికారులతో కలిసి బొగ్గుల వాగు ప్రాజెక్ట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి రుద్రారం ఊర చెరువుకు, ఊర చెరువు నుండి బొగ్గుల వాగు ప్రాజెక్ట్ కు నీటిని తరలించేందుకు కాలువలు, ఎత్తిపోతల అవసరతపై అధికారులు సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందించాలని ఆదేశించారు. బొగ్గులవాగు ప్రాజెక్టు పూర్తిగా వర్షాధారిత ప్రాజెక్టు అని, అలాకాకుండా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నదిజలాల ను బొగ్గులవాగు ప్రాజెక్ట్ కు తరలించడం ద్వారా బొగ్గుల వాగు ప్రాజెక్టు కింద అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. అనంతరం తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఉపరితల ఘనిని పరిశీలించి తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ నుండి గణపురం మండలం చెల్పూరు కేటిపిపి కి బొగ్గును



తరలించడానికి ఏర్పాటు చేయబోయే కన్వేయర్ బెల్ట్ గురించి జెన్కో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఉపరితల గని నుండి చెల్పూర్ కేటిపిపికి ప్రస్తుతం 68 కిలోమీటర్ల దూరం ఉంటుందని కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయడం వల్ల 17.2 కిలోమీటర్ల దూరం మాత్రమే వస్తుందని రవనాబారం తగ్గుతుందని తెలిపారు. అంతకుముందు తాడిచర్ల ఎస్సి కాలనీ ఆర్ అండ్ ఆర్ స్థలాన్ని పరిశీలించారు. తదపరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పి.ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. జూనియర్ కళాశాలలో ఫ్లోర్ మొత్తం దెబ్బతిన్నదని మరమ్మతులు నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందించాలని పీఆర్ ఇంజినీరింగ్ అదికారులకు సూచించారు. అసంపూర్తిగా నున్న కిచెన్ షెడ్ పూర్తి చేయుటకు అలాగే కళాశాల ప్రారంభం నుండి లోపలి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య, సీఈ సిద్దయ్య, తహాశీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టిక ఆహారం అందించాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### గార్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (గార్ల),మేజర్ న్యూస్(సూర్య): గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టిక ఆహారం అందించాలని -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని గార్ల మండలం లో విస్తృత ఆకస్మిక పర్యటనలు చేశారు.గార్ల మండలం గుంపెల్లగూడెం, అంగన్వాడి కేంద్రం, మెడికల్ క్యాంపు,గార్ల మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం,పల్లె దవాఖాన, ములకనూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టిక ఆహారం లోపం కలిగిన పిల్లలకు, పౌష్టిక ఆహారం అందించాలని,షెడ్యూలు ప్రకారం వారికి కావలసిన పౌష్టిక ఆహారాన్ని (న్యూట్రిషన్ ఫుడ్) అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య క్యాంపులు నిర్వహించాలన్నారు, ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ తో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి మందులు అందించాలని, ముందస్తు అవగాహన కల్పించాలని అన్నారు, వసతి గృహాలలో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ భోజనం అందించాలని సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్, నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు



నాణ్యమైన, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలన్నారు, మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు. పాఠశాలల్లోని క్లాస్ రూమ్, వంట గదులను, డైనింగ్ హాల్, తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో వైద్యం, విద్య, ఆరోగ్యం, సానిటేషన్, లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత వైద్య సిబ్బంది, స్త్రీ సంక్షేమ శాఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్ తదితరులు ఉన్నారు.







## తుమ్మ చెట్లను తొలగించిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యాకూబ్ పాషా

### సూర్య కథనానికి స్పందన




మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మొగుళ్లపల్లి నుండి బంగ్లా పల్లి కి వెళ్లే కెనాల్ రోడ్డు పై ఈనెల 23 వ తేదీనా,రోడ్డును క మ్మేస్తున్న తుమ్మ చెట్లు, అనే శీర్షిక నా కథనం వెలువడింది. దీనికి స్పందించిన బంగ్లాపల్లి బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి యాకుబ్ పాషా కు నిత్యం మోడల్ స్కూల్ కి వెళ్లే ఆర్టీసీ బస్సు తో పాటు ప్రజలకు వెళ్లడానికి ఇబ్బందిగా కలుగుతుందని తన భూమి పరిధిలో రోడ్డుకు ఇరువైపు లో ఉన్న తుమ్మ చెట్లను జెసిబి సహాయంతో తన సొంత ఖర్చులతో తుమ్మ చెట్లను తొలగించారు. ఈ పని చేసిన యాకూబ్ పాషా కు గ్రామస్తులు,ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఇదే బాధ్యతగా తీసుకుంటే ప్రయాణం సుగమం అవుతుందని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



రాయపర్తి సెప్టెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెరిక వేడు గ్రామంలోని శనివారం ఉద యం చోటు చేసుకుంది మృతుని బంధువుల వివరాల ప్రకారం మండలంలోని పెరికవీడు గ్రామాని కి చెందిన ధర్మారం యాకయ్య ఉపేంద్రల కుమారుడు మణికంఠ 18 సంవత్సరాలు అనే యువకుడు శుక్రవారం మధ్యాహ్నం తమ గ్రామ సమీపాన ఉన్న అన్నారం గ్రామంలోని ఓ పార్టీలేజర్ షాపులో గడ్డి మందు కొనుగోలు చేశాడు అనంతరం గ్రామ శివారులో కొచ్చి తాను తెచ్చుకున్న గడ్డి మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు వెంటనే తన ద్విచక్ర వాహనంపై గ్రామానికి వచ్చి తమ తల్లిదండ్రులకు తాను గడ్డి మందు సేవించానని తెలిపారు ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మణికంఠను వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు వారు తెలిపారు మృతుని తండ్రి ధర్మారం యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## డోర్నకల్ మండల నూతన ఎంఈఓగా లక్ష్మా



డోర్నకల్ సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలం నూతన ఎంఈఓ గా ఆంగోత్.లక్ష్మా శుక్రవారం భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారిని బ్రిలియంట్ హై స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు శాలువాను కప్పి బొకేతో సత్కరించారు. ఎంఈఓ లక్ష్మ మాట్లాడుతూ డోర్నకల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలలో విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని వారు తెలియజేశారు

## మానవ మనుగడదెబ్బతీసే ప్లాస్టిక్‌ని నిర్మూలిద్దాం

### ఎండి మౌలానా



నెల్లికుదురుసెప్టెంబర్ 28 న్యూస్(సూర్య): మానవ మనుగడను దెబ్బతీసే ప్లా స్టిక్ ని నిర్మూలిద్దామని కాం గ్రెస్ మండల సలహాదా రుడు ఎండి మౌలానా పిలు పునిచ్చారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగం గామ శనివారం మద నతుర్తి గ్రామంలో కాంగ్రెస్ మండల సలహాదారులు ఎండి మౌలానా గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా పరిసరా లలో ఉన్న ప్లాస్టిక్ చెత్తచె దారాన్నిశుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూఒకప్పుడు భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నగాంధీజీ వీధుల వెంటరోడ్లపై చెత్తాచెదారం ఉండడంతో తన బృందంతో అటువైపుగా నడుస్తున్నగాంధీజీఆ చెత్తను చెత్తకుండీలో వేద్దామని స్వచ్ఛభారత్ అనే కార్యక్రమాన్ని చేశారని అన్నారు.గాంధీజీని ఆదర్శం గా తీసుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదే బాటలో నడు స్తున్నారని,వారందరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరుబాధ్యతగా వ్యవహరించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చిన్నారులు యువతను చైతన్యపరుస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిఅన్నారు.



## కవితల ద్వారా ప్రశ్నించిన మహాకవి గుర్రం జాషువా

### ఉమ్మగొని శ్రీనివాస్ - తెలుగు విభాగం అధ్యక్షులు ఎల్.బి కళాశాల

వరంగల్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) నవయుగ కవిచక్రవర్తి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,మహాకవి గుర్రం జాషువా అని లాల్ బహదూర్ లాల్ బహదూర్ కలశాల తెలుగు విభాగం అద్యక్షులు ఉమ్మగోని శ్రీనివాస్ అన్నారు.శనివారం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితల ద్వారా గుర్రం జాషువా మూఢాచారాలను ప్రశ్నించారని, దళితుల జీవన విధానాన్ని అద్దం పట్టేలా కావ్యాలు రాశారని అన్నారు.తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుంటాయని పేర్కొన్నారు.అప్పటి మూఢాచారాలను తన కవితల ద్వారా ప్రశ్నించిన మహాకవి పద్మభూషణ్ గుర్రం జాషువా అని,దళితుల జీవన విధానాన్ని అద్దం పట్టేలా ఆయన రాసిన ఎన్నో కావ్యాల్లో గబ్బిలం ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు.తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు హింగే రాజేశ్వర్ రావు,కొట్టే రాణి,కక్కెర్ల యాకయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్ లో పారిశుధ్య ,వాటర్ సప్లయ్ కి సంబంధించిన పలు సమస్యలపై గ్రామములోని పలు వీధులలో మున్సిపల్ సిబ్బంది,గ్రామ పెద్దలతో కలిసి కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విధుల్లో పేరుకుపోయిన చెత్తను,మురుగు కాలువలు శుభ్రం చేయాలని శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ జవాన్ కు సూచించారు.వాటర్ సప్లయ్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.దోమలు,ఈగలు వ్యాప్తి చెందకుండా వెంట వెంటనే అర్బన్ మలేరియా సిబ్బందిచే మందులు పిచికారీ చేయడం, నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది అన్నారు.ప్రజలు కూడా స్వీయ పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని కోరారు.ఇంటి ఆవరణ లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోగుల. సంజీవ,నాయకులు బొజ్జం.తిరుపతి ,రాజారాం, అంజాద్, బొంత రవికుమార్ ,పూర్ణ, ఆకుల.శ్రీకాంత్,గిరిశెట్టి.అశోక్,మెండు.రామకృష్ణ,మున్సిపల్ జవాన్ ,రాజేష్ ,సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది,గరీబ్ నగర్ బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### 48వ వార్షికోత్సవ మహ సభను

## విజయవంతం చేయాలి

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



గణపురం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: నేడు రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే 48వ వార్షిక మహాసభలను విజయవంతం చేయాలని గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1955 సంవత్సరంలో ఏర్పాటుచేసిన షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1977 సెప్టెంబర్ 21న 2014లో తెలంగాణ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సందర్భంగా రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కొత్త పాత సంఘాల అనుబంధ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులు గౌతమ బుద్ధ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నారాయణ గురు సాహు మహారాజ్ బిర్సా ముండా భాగ్యరాజు వర్మ ఫాతిమా ల చరిత్రను యువజన బహుజనులకు చెప్పి వారిని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షుల సొన్నాయిల వెంకటేష్ ములుగు జిల్లా ఎరుకల సంఘం వైస్ ప్రెసిడెంట్ పాలకొండ భాస్కర్ చిలువేరు ఉదయాకర్ దూడపాక పున్నం మూల రఘు రెంటాల సదానందం కృష్ణ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



కేసముద్రం,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కల్వల గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు దేశ స్వాతంత్ర్యం కోసం అతిపిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు భగత్ సింగ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులంతా భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని,దేశభక్తి కలిగి ఉండాలని, జీవిత చరిత్రను చదవాలని, పేర్కొన్నారు.మహనీయుల జీవిత చరిత్ర ద్వారా చాలా విషయాలు తెలుస్తాయని, అవి విద్యార్థుల జీవితానికి ఉపయోగపడతాయని, క్రమశిక్షణతో మెల గడానికి దోహదపడతాయన్నారు. భగత్ సింగ్ నిరంతరం అధ్యయనం చేసేవారని, కొద్ది సమయంలోనే చాలా పుస్తకాలు చదివారని, వారి అడుగు జాడలో నడిచి పుస్తక పఠనం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.భగత్ సింగ్ ఆలోచన విధానాన్ని ఆచరించి, సమాజ సేవలో భాగస్వామ్యం కావడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివ్వాలని హెచ్ఎం బండారు నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం ఆర్.ఏ కాంబరం, తండ సదానందం,ఎం యాకాంబరం,రాగి బిక్షపతి, వేముల నాగేందర్,బి.బాలశౌరెడ్డి, వి.రాజేంద్ర చారి,కే. రాములు,ఎం.శ్రీనివాస్, కే. పార్వతి,ఎండి జుబేర్ అలీ, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, వి.రాము, ఏ సునీల్, ఎస్.రాధ, కాంప్లెక్స్ సీఆర్పీ ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు. నవీన్,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.8 వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట సెప్టెంబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.8 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బిసి కాలనికి చెందిన చిరుత అనిల్ ఇటీవల అకాల మరణం చెందాడు. అతని తోటి మిత్రులు తమవంతు సహాయంగా అతని కుటుంబానికి రూ.8 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు ఉప్పరి వెంకటేశ్వర్లు, అన్నెబోయిన అనిల్, కొత్తపెల్లి క్రిష్ణ, అన్నెబోయిన సునీల్, సయ్యద్ పాషా, గడ్డం రాజు, కొత్తపెల్లి రాజు, ఉప్పరి అఖిల్, గంప రాజు, గంప కిరణ్, అలేటి వెంకటేశ్వర్లు, పెండ్యాల పూర్ణ, మొర్రి సంతోష్, షేక్ ఖాజా పాషా, షేక్ ఆంజత్ పాషా, డ్యాగలఅశోక్, అంగిరవికల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం




భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో జిల్లా కూడలిలో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ ను శనివారం దహనం చేసారు. తీన్మార్ మల్లన్న పై హైదరాబాద్ లో రెడ్డి జాగృతి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ ఆదేశాలతో నిరసన వ్యక్తం చేస్తూ భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తాలో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న సామాన్య ఓసి ప్రజలకు లాభం జరిగే విధంగా, బీసీ ఎస్సీ ఎస్టీ ఎస్సీలకు రాజ్యాధికారం కోసం మేమెంతో మాకు అంత అన్న నినాదంతో ప్రతిరోజు జనాభా ప్రాతిపదికన లెక్కలతో సహ ప్రజలకు వివరిస్తుంటే తట్టుకోలేని కొంత మంది రెడ్డి జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్నను టార్గెట్ చేస్తూ రాజీనామా చేయాలని అరెస్టు చేయాలనే దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణ పై చర్యలు శూన్యం

కేసముద్రం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య):కేసముద్రం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి జ్యోతిరావు పూలే సెంటర్ వరకు ఉన్నటువంటి ఫ్లైఓవర్ కు సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారుల చర్యలు శూన్యమని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరిశేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రయాణికుల నిమిత్తం రోడ్డుకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు.ఇట్టి స్థలాన్ని కొంతమంది ఆక్రమణ గురిచేస్తూ నిర్మాణం చేపడుతున్న సంబంధిత అధికారులు చోద్యంగా చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న కళ్ళున్న కబోది లాగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రజల కోసమా లేక కబ్జా కోరుల కోసమా అని అన్నారు.ఇకనైనా నిర్లక్ష్యం వీడి తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

## పలు కార్యక్రమాల్లో యువ నేత సూర్య



మంగపేట, సెప్టెంబర్ 28, సూర్య(మేజర్ న్యూస్): మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. మండ లంలోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత పరమాత్మ తల్లి అంకాయమ్మ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇస్సార్ ఖాన్, మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి మరియు నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యాణయ్య, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలలో భగత్ సింగ్ జయంతి వేడుక



ఖానాపూరం సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూర్ మండలం బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిరంతర అధ్యయనం, లోతైన ఆలోచన, అనితరసాధ్యమైన ఆచరణల కలబోత, విప్లవం వర్ధిల్లాలి అని నినదించిన స్ఫూర్తి ప్రదాత భగత్సింగ్ ని ఈ దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలి అని పాఠశాల ప్రిన్సిపల్ పెర్క సునీత మరియు ఉపాధ్యాయ బృందం అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ కొన్ని నోటు పుస్తకాలు, నీట్ మెటీరియల్ ను విద్యార్థులకు అందించారు.ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించుకోవడం ఎంతో గొప్ప సందర్భమని, వారికి నిర్వహించిన వీడ్కోలు సమావేశం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రిన్సిపల్ సునీత ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికను రూపొందించండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: ఎల్కతుర్తి మండల కేంద్రంలో సుందరీకరణలో భాగంగా జంక్షన్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి సమగ్ర ప్రణాళికను త్వరగా తయారు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ లో ఎల్కతుర్తి జంక్షన్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులపై కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఆర్టీసీ, ఇతర అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిలో ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ, అభివృద్ధి పనులకు సంబంధించి ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ప్లానును అధికారులు సమన్వయంతో రూపొందించాలన్నారు. కుడా, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిధిలోని నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూములను సర్వే చేసి నివేదికను త్వరగా సమర్పించాలన్నారు. నాలాల ఆక్రమణల తొలగింపు విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియ చేయాలన్నారు.నగరంలో 70 కి పైగా ఉన్న చెరువులకు సంబంధించి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లపై సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. హనుమకొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతుందని, వాటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను సమర్పించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఆర్టీసీ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. తనిఖీలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేబీస్ వ్యాధి పైన అవగాహన కలిగి ఉండాలి

### వీధి కుక్కల పట్ల అలర్ట్ గా ఉండాలి

### ప్రతీ జీవికి జీవించే హక్కు ఉంటుంది

### పెంపుడు కుక్కలకి ఎప్పటికప్పుడు వ్యాక్సిన్ వేపించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా పశు వైద్య, పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కాలేజి లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్క కాటు వల్ల కలిగే సైడ్ ఎఫెకట్స్ పైన ప్రతీ ఒక్కరూ





అవగాహన కలిగి ఉండాలని.... కుక్క కరిచిన వెంటనే చేపించుకోవలిసిన ట్రీట్మెంట్ పద్దతి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు మనుషులకు ఉన్నట్టే... కుక్కలకి, ప్రతీ జీవికి జీవించే హక్కు ఉందన్నారు మన ఇంటి పరిసరాల చుట్టూ ఎన్ని కుక్కలు ఉన్నాయి..అవి ఎలాంటి పరిస్థితి లో ఉన్నాయనేది గమనించాలని .... దారి వెంబడి వెళ్ళేటప్పుడు అలర్ట్ గా ఉండాలన్నారుమార్కెట్ కి గాని, కిరాణం షాప్ కి గాని ఇంట్లో నుండి ఎవరినైనా పంపించే ముందు సరైన వ్యక్తి ని పంపివ్వాలన్నారు ఆహార పదార్థాలు పట్టుకుని వచ్చేటప్పుడు..కుక్కలు వెంట పడకుండా...జాగ్రత్త గా ఎలా రావాలో వారికి చెప్పాలన్నారు జిల్లాలోని అన్నీ పశు వైద్య శాలలో రేబిస్ వ్యాధి టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు కుక్కలను పెంచుకునే వారు వాటిని పెంచుకుంటున్నందుకు లైసెన్స్ తీసుకోవాలని... వాటికీ సమయానికి వ్యాక్సిన్ వేపించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పశు వైద్య అధికారి రాధాకిషన్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పావని, వెటర్నరీ డాక్టర్ లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలోని వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ శాఖ, వసతి గృహాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు.షెడ్యూల్ ప్రకారం వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో 15,రోజులకు ఒకసారి విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి హాస్టల్ నిద్ర కార్యక్రమాలు, నిర్వహణ కార్యక్రమాలపై ప్రతినిత్యం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో చదువుకుంటున్న పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చర్యలు



తీసుకోవాలని సంబంధిత వార్డెన్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహస్వామి, సాంఘిక సంక్షేమ అధికారిని నర్మద, ఎస్సీ బీసీ వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పనులకు గుట్ట నుండి మట్టి తరలింపు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి శివారులో నేషనల్ హైవే పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్ మట్టి కోసం గుట్టను తొవ్వేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కోమటిపల్లి రెవెన్యూ పరిధిలోని ఓ పెద్ద గుట్ట నుండి మట్టిని నాలుగు నెలలుగా భారి యంత్రాలతో తొడెస్తు భారీవాహనాలలో తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండంలంలోని కోమటిపల్లి రెవెన్యూ పరిధిలో గల తారసింగ్ తండా శివారున గల సర్వే నెంబర్ 311 లో నేషనల్ హైవే పనులకు సంబంధించిన శ్రీ ఇన్ ఫ్రా టెక్ కంపెనీ పేరుతో గుట్టను గత నాలుగు నెలలుగా భారీ వాహనాలలో తరలిస్తూ ప్రకృతి ప్రసాదించిన సంపదను పాడు చేస్తున్నారు.మండలంలో చుట్టుప్రక్కల ఎటుచూసిన పచ్చని పొలాలు,కొండలు,ఎర్రటి మొరం గుట్టలు ప్రకృతి సంపద సుందరంగా ఉంటుంది.అలాంటి అందాలు ఉన్న ఈ మండలంలోని గుట్టలో మొరం తవ్వకాలు జరుగుతున్నాయి.గ్రానైట్,కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు భూగర్భ గనుల శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ,భూగర్భజలాలు,గనుల శాఖ,నీటి పారుదల శాఖల వారు తవ్వకాలకు అనుమతి ఇస్తారు.కాని ఇప్పటి వరకు అధికారులు ఎంత వరకు అనుమతి ఇచ్చారు.ఎంత వరకు తొవ్వుతున్నారనే విషయాన్ని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.నాలుగు నెలలుగా గ్రామంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న గుట్టను అంతం చేస్తున్నారని,గుట్ట కాస్త చదను అయ్యాక ఎవరో కబ్జా చేస్తారని గ్రామస్థులు



ఆరోపిస్తున్నారు.

### అనుమతులకు మించి త్రవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం

### తల్లూరి దామోదర్, ఇనుగుర్తి మండల ఇన్చార్జ్ తాహశీల్దార్

ఇనుగుర్తి మండలంలోని కొమటిపల్లి రెవెన్యూ పరిధిలోని తారసింగ్ తండా శివారున గల సర్వే నెంబర్ 311లో ఓ ప్రముఖ కంపెనీ కి మొదట 1 హెక్టర్ కు అనుమతి ఇచ్చాము.తిరిగి అదే సర్వే నెంబర్ లో 2.52 హెక్టర్ కు మరోసారి అనుమతి ఇచ్చాము.మొత్తానికి సర్వే నెంబర్ 311లో 3.52 హెక్టర్ వరకి తవ్వకానికి అనుమతి ఇచ్చి హద్దులను ఎర్పాటు చేశాము.హద్దులు దాటి తవ్వకాలు జరిపినట్లయితే తప్పక చర్యలు తీసుకుంటాం.

# మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి

### మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్): మన దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ యువతను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ భవనంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు, సైన్స్ మేళా, యువజన కళకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై స్వామి వివేకానంద్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు .జిల్లాలోని కళాకారులు ప్రదర్శించిన యువజన ఉత్సవాలకు మంచి స్పందన లభించింది. జిల్లాలోని కళాకారులు తమ కలలను ప్రదర్శించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా యువజన క్రీడా అధికారి ఇంచార్జీ తుల రవి, జిల్లా ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన విద్యాశాఖ అధికారి సరళను సన్మానించిన ఉప్పరపల్లి ఉపాధ్యాయులు



చెన్నారావుపేట సెప్టెంబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): నూతన మండల విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన జల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బైరిసరళను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు ఘనంగా సన్మానించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్సి భవనంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. చెన్నారావుపేట మండలంలో విద్యారంగాన్ని పురోభివృద్ధిలో తీసుకుని వెళ్ళుటకు కృషి చేయాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో చెన్నారావుపేట మండలాన్ని విద్యారంగంలో అగ్రగామిగా రూపొందించడం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎంఈఓ సరళ తెలిపారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



తొర్రూరు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం ధగ్గర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంగళపెల్లి సుధాకర్ అధ్వర్యం లో నిర్వహించడం జరిగింది భగత్ సింగ్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఢిల్లీ వీధులో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచిన విప్లవ ధృవతార అలజడి మా జీవితం ఆందోళన మా ఊపిరి అనీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించాడ ని బ్రిటిష్ వారిని సైమన్ కమిషన్ ఎదురుంచడంలో నిప్పుకణం మరి స్వాతంత్ర్య ఉద్యమన్ లో 21 సంవత్సరాల కే వీర మరణం పొందిన మహనీయుడు అని కొనియాడటం జరిగింది ఈ కార్యక్రమం లో మంగళపెల్లి డా'యాకయ్య, మంగళపెల్లి రామస్వామి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మంగళపెల్లి శ్రీకాంత్, త్యాగరాజ్, గుడెల్లి దయాకర్, మంగళపెల్లి విద్యాకర్, రంజిత్, కృష్ణ,బి .వెంకటేష్,తధితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని,విద్యార్థుల ప్రతిభను నైపుణ్యాతలను వెలికి తీయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థిని,విద్యార్థుల ప్రతిభను నైపుణ్యాతలను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహబూబాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేశారు.స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే





జిల్లాలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు,15 సంవత్సరాల నుండి 29 , సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు ఈ పోటీలో పాల్గొనడం జరుగుతుందని, ఆరు విభాగాలలో ఫోక్ సింగింగ్, డాన్సింగ్, వ్యాసరచన పోటీలు, సోలో పర్ఫామెన్స్, లైవ్ కార్యక్రమాలు నిర్వహించి యువతలోని ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి ఉత్తమ ప్రదర్శనలు పంపడం జరుగుతుందన్నారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను నైపుణ్యతలను వెలికి తీయాలని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యా బోధనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి అనిల్ కుమార్, డిఇఓ వి. రాజేశ్వర్, సైన్ అధికారి, సంబధిత అధికారులకు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలి

### సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత

కేసముద్రం,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా తెలంగాణ ఉద్యమకా రులకు మండల కేంద్రంలో 250 గజాల నివాసస్థలం, గౌరవ వేతనం, స్వాతంత్ర్య సమరయోధులు గా గుర్తించడం, అమరులైన ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం,పరిహారం, అర్హులైన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం తదితర హామీల అమలుకోసమై సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సెక్రెటేరియట్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి సానుకూలం గా స్పందించి, తెలంగాణ ఉద్యమకారుల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మహబూబాబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన ఉద్యమకారుడు, కళాకారుడు తరాల సంపత్ ను వేం నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. కాగా వేం నరేందర్ రెడ్డి స్పందనతో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చాగంటి కిషన్,గౌరవ అధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్,గుగులోత్ దస్రూ నాయక్, కన్న యాకయ్య,జాటోత్ హరీష్ నాయక్, గంధసిరి సోమన్న,దార్ల రామ్మూర్తి, దండు శ్రీను, బండారు గోపి, పింగిళి శ్రీనివాస్, మహ్మద్ అంకూస్, జనిగెల పరమేశ్వర్, బాల్ మోహన్, నాయిని స్వామి, ఏల్పుగొండ మధుకర్, అమరాజు శ్రీనివాస్, ఒర్రె యాకన్న, సోమారపు వెంకటయ్య, వేం నరసింహ రెడ్డి, గుగులోత్ నరేష్, మాలోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.



# మల్హార్ లోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

## భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మల్హార్, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం మల్హార్ మండలంలోని రుద్రారం ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారితో ఇంగ్లీష్ పాఠాలు చదివించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు ఆంగ్ల పాఠాలు చక్కగా చదవడం పట్ల అభినందించారు. విద్యార్థులు. మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి





చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టిన మరమ్మతు పనులు, మంచినీటి సౌకర్యం, హ్యాండ్ వాష్, డిజిటల్ విద్యాబోధన వంటి అంశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్మికులు నెల నెలా వేతనాలు చెల్లింపుతో పాటు, గ్యాస్ మంజూరు చేయాలని కోరగా తగు చర్యలు తీసుకుంటాని తెలిపారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రేబీస్ వ్యాధి నివారణకు టీకాలను వేయించండి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: పెంపుడు కుక్కలను పెంచుతున్న యజమానులు వాటికి ప్రతి సంవత్సరం రేబీస్ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలను వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పశు వైద్య ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రేబిస్ వ్యాధి అనేది ప్రాణాంతకమైనదని పేర్కొన్నారు. కుక్క కాటు ద్వారా వ్యాపించే ఈ వ్యాధి నివారణకు పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలను వేయించాలన్నారు. జంతువుల పట్ల కరుణతో ఉండాలని, వాటిని సంరక్షించాలని తెలిపారు. జంతు హింసను నివారించాలన్నారు. వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీధి కుక్కలు ఉన్నప్పుడు వాటికి దగ్గరగా వెళ్లొద్దని, వీధి కుక్కలపై వస్తువులు విసరొద్దని,





వాటిని చూసి పరిగెత్తకూడదన్నారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకున్నట్లయితే కుక్కకాటు ప్రమాదం నుంచి కాపాడు కోవచ్చునని అన్నారు. ప్రతి పశు వైద్యశాల ముందు ఆస్పత్రిలో లభించే మందుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలన్నారు. పశు వైద్య కేంద్రాలలో ఏవైన వసతుల కల్పనకు తగిన ప్రతిపాదనలు రూపొందించి పంపించాలన్నారు. వీధి కుక్కల కాటుకు దూరంగా ఉండేలా పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె. వెంకటనారాయణ మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వైరస్ వ్యాధులలో రేబిస్ వ్యాధి ముఖ్యమైనదని అన్నారు. రేబిస్ వ్యాధి నివారణకు టీకాను కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ సెప్టెంబర్ 28వ తేదీన మరణించిన రోజును అంతర్జాతీయ రేబిస్ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. రేబిస్ వ్యాధి నివారణకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి పశు వైద్య కేంద్రంలో టీకాలకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రికి సంబంధించిన వివరాలను స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, జంతువుల రోగ నిర్ధారణ ప్రయోగ శాల సహాయ సంచాలకులు నాగమణి, వైద్య సిబ్బందితోపాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ చాలా కీలకం

## విద్యార్థులు చదువు పైన శ్రద్ధ పెట్టాలి

## పరీక్ష లలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: విద్యార్థి దశ చాలా కీలకమైనదని, మంచి భవిష్యత్ ఉండాలి అంటే ప్రతీ విద్యార్థి చదువు పైన వంద శాతం దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాలేజ్ పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి కాలేజి ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సంస్థ లలో చాలా అనుభవం ఉన్న టీచర్ లు, లెక్చరర్ లు ఉంటారన్నారు. విద్యార్థులు ప్రతీ రోజూ కాలేజ్ కి వచ్చి వారు చెప్పే పాఠాలను శ్రద్ధ గా వింటే ప్రతీ పరీక్ష లో మంచి మార్కులు వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చే పరీక్ష లలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పిల్లల మీద తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని మీరు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానం లో ఉంటే మీ తల్లిదండ్రులు ఎప్పటికి సంతోషం గా ఉంటారని తెలిపారు. జీవితం లో మంచిగా సెటిల్ అవుతే మీ తల్లిదండ్రులకు ఏ కష్టం కలగకుండా చూసుకోవచ్చని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం లో కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తా

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, సెప్టెంబర్ 28,( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని చేనేత సొసైటీ భూపాలపల్లి నియోజకవర్గంలోనే అతి పెద్దదైన శాయంపేట చేనేత సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో శనివారం సొసైటీ 64 వ వార్షిక 78వ అర్ధ సంవత్సర సాధారణ మహాసభ చైర్మన్ మామిడి శంకర్ లింగం అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ పాల్గొని మాట్లాడారు. ఐదేళ్లకొకసారి ఎన్నికలు జరగాలని, ఎన్నికల విషయమై సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సొసైటీ నిర్వీర్యం కాకుండా సొసైటీ ఎన్నికలు జరిపేలా, నామినేటెడ్ చేసి కొత్త పాలకవర్గం ఏర్పాటు చేసి సొసైటీ అభివృద్ధికి సహకారం అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మహాసభ ఏర్పాటు చేసుకొని నిధులు సక్రమంగా వినియోగించేలా చూడాలన్నారు. పాలకవర్గం సంఘ సభ్యులకు జవాబుదారీగా ఉండాలన్నారు. కార్మికులకు కూలి రేట్లు పెంచేలా ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటాననీ అన్నారు. సొసైటీలో పెండింగ్ బకాయిలు తన దృష్టికి తీసుకురాగా సంబంధిత మంత్రి తో మాట్లాడి పెండింగ్ బకాయిలను ఇప్పించానని గుర్తు చేశారు. సొసైటీ రుణాలను కూడా మాఫీ చేయించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతాననీ అన్నారు. చేనేత జౌళి శాఖ కమిషనర్, మంత్రి, ముఖ్యమంత్రి తో మాట్లాడి సొసైటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానన్నారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులకు దసరా పండుగకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు జారీ చేసి జీవో అందిస్తానన్నారు. శాయంపేటలో సైడ్ కాల్వ నిర్మాణానికి అతి త్వరలో




నిధులు మంజూరు చేస్తానన్నారు. తాపీమేస్త్రి గా పనిచేస్తూ ఎల్లేష్ గాయపడగ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం చేయించాలని ఎల్లేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచులు కందగట్ల రవి, బాసాని శాంత, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బాసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మండల నాయకులు మారపల్లి రవీందర్, డైరెక్టర్లు దిడ్డి ప్రభాకర్, దాసరి సమ్మయ్య, బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, కార్మికులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్; ప్రత్యేక ప్రజా వాణిలో స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో కలిసి కలెక్టర్ దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి స్వయంగా వినతులు స్వీకరించారు. గ్రీవెన్స్ లో మొత్తం 13 దరఖాస్తులు రాగా, 4 డిఆర్డీఓ ,8 రెవిన్యూ , ఒక పౌరసరఫరాల శాఖ లకు చెందిన అర్జీలను సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ సకాలంలో పరిష్కరిం చాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఉమారాణి, డిఆర్డీఓ ఏవో పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు చేరగా వాటిని త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన వివిధ పనులకు సంబంధించి డీఈవో వాసంతి, జెడ్పి సీఈవో విద్యాలత, డిఆర్డీవో నాగ పద్మజ, ఎంపీడీవోలు, ఎంపీఓ, ఎంఈవో, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల ఈఈ, డిఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు నిర్మాణ దశలో ఉన్న వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏవైన చిన్న చిన్న పనులు ఉంటే వాటికి ముందు ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులను పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులలో ఎక్కడైనా చిన్నచిన్న పనులు ఉన్నట్లయితే వాటిని పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి పాఠశాలల్లో చేపట్టిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సిపిఓ సత్యనారాయణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని

# యువత ముందుకు సాగాలి

### వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య

### జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ప్రారంభించిన ఎం.పి, కలెక్టర్



వరంగల్ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారంవరంగల్ పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధులు గా హాజరై స్వామి వివేకానంద్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. స్వామి వివేకానంద తెలిపినట్లుయువత మెరుపులతో పనిచేయాలని అన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. యువత నేటి యుగంలో సోషల్ మీడియాకు, చెడు వ్యసనాలకు, బానిస కాకుండా సన్మార్గంలో పయాణించాలన్నారు.వరంగల్ కవులకు, కళాకారులకు, క్రీడాకారులకు నాయకులకు నెలవు అని తెలిపారు. ఇటీవల మన జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో చెస్ లో పార ఒలింపిక్స్ లో అవార్డులు సాధించారని తెలిపారు. యువత భవిష్యత్ తరాలను ప్రతిబింబిస్తుంది కాబట్టి వారు తమ జీవితాన్ని గౌరవం మరియు క్రమశిక్షణతో గడపాలని సూచించారు. ప్రతి ఒక్కరి స్వతంత్ర ప్రతిభను ఈ పోటీలలో మెరుగుపరచాలని, రాష్ట్ర , జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించాలని ప్రోత్సహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ యువత మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని తెలిపారు. రాష్ట్రంలోనే రెండవ అత్యధిక యువ టూరిజం క్లబ్ ను నమోదు చేసుకొని ఇటీవల రాష్ట్ర స్థాయిలో బహుమతి పొందామన్నారు. సంస్కృతి, వారసత్వం, పర్యావరణ పర్యాటకం సంబంధిత సమస్యలపై యువ టూరిజం క్లబ్ దృష్టి సారించాలన్నారు.కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు పౌష్టిక ఆహారం అందించేలా చైతన్యం కల్పించుటకు కళాశాలలో పాఠశాలల్లో స్నేహ క్లబ్ లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్సవం యువ తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ, సైన్స్ మేళా సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో, అదేవిధంగా ఇంటింటా ఇన్నోవేషన్ లో గెలుపొందిన విజేతలకు పార్లమెంట్ సభ్యులు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల పాఠశాలల విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి . కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, ఏవివి కళాశాల ప్రిన్సిపల్ భుజంగారెడ్డి, నోడల్ అధికారి నవీన్, నేషనల్ యూత్ అవార్డు పరశురాములు, ప్రిన్సిపల్ శర్మ, ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా సైన్స్అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సహకార సంఘ మహాసభలో మాటల యుద్ధం

### పరస్పర దూషణలతో వేడెక్కిన సభ

### నియంతలా వ్యవహరిస్తున్న పాలకవర్గం

### ఎమ్మెల్యే ముందే పాలకవర్గంపై సంఘ సభ్యుల ఆరోపణలు

### సభకు హాజరుకాని అధికారులు

### ఎమ్మెల్యే హామీతో శాంతించిన సంఘ సభ్యులు



శాయంపేట, సెప్టెంబర్ 28,( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే చేనేత సొసైటీ మహాసభలో సంఘ సభ్యులు ప్రస్తుత పాలకవర్గంపై విమర్శలతో మాటలు యుద్ధానికి దిగారు. నియంతలా పాలకవర్గం వ్యవహరిస్తున్నారని, మహాసభకు చేనేత జౌళి శాఖ అధికారులు లేకుండానే సభ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యేకు సంఘ సభ్యులు విన్నవించారు. ఒక దశలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొనగా ఎమ్మెల్యే జోక్యంతో ఎట్టకేలకు మహాసభ నిర్వహించారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో శనివారం సంఘ చైర్మన్ మామిడి శంకర్ లింగం అధ్యక్షతన 64వ వార్షిక, 78వ అర్థ సంవత్సర సాధారణ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. నివేదికను సొసైటీ మేనేజర్ మామిడి రామ కృష్ణ చదివి వినిపించగానే సంఘ సభ్యులు బాసని చంద్రమౌళి, పసునూటి రమణయ్య లు లేచి ప్రస్తుత పాలకవర్గం కెసిఆర్ కంటే ఎక్కువగా నియంత పాలన చేస్తున్నారని, పాలకవర్గం గడువు ముగిసినా కూడ ఎన్నికలు లేవని ప్రత్యేక అధికారులు లేరని, ఈ మహాసభకు చేనేత జౌళి శాఖ అధికారులు కూడా హాజరు కాలేదని తెలిపారు. సొసైటీకి డబ్బులు వస్తున్న విచ్చలవిడిగా పాలకవర్గ సభ్యులే వృధా ఖర్చులు పెడుతూ సంఘాన్ని నష్టాల ఊబిలోకి తీసుకెళ్తున్నారని విమర్శించారు.కమలాపూర్ తరహాలో సొసైటీ మూతపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ఏమైనా సమస్య ఉంటే లిఖితపూర్వకంగా కంప్లైంట్ ఇవ్వాలని, కవరింగ్ లెటర్ పెట్టి చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ అయ్యార్, సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర అధికారితో ఆడిట్ చేయించి విచారణ చేపిస్తానని అన్నారు. సొసైటీ కి ఎంత బడ్జెట్ వచ్చింది, ఎంత ఖర్చు అయింది, లోసుగులను వెలికి తీస్తానని భరోసా ఇచ్చారు. చేనేత జౌలీ శాఖ ఏడికి ఎమ్మెల్యే ఫోన్ చేసి మహాసభ విషయం గురించి తెలుసా అని అడగడంతో, జ్వరంతో రాలేకపోయానని ఏడి చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మహాసభ జరిగి పూర్తి కాగానే ఎమ్మెల్యే వెళ్లిపోయిన తర్వాత పాలకవర్గ సభ్యులకు, సంఘ సభ్యులు మధ్య పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో ఒక దశలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రశ్నించే కార్మికులకు నూలు, భీములు ఇవ్వకుండా, పని కల్పించకపోవడంతో మనోవేదనతో ఇద్దరు కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు సంఘ సభ్యులు ఆరోపించారు. అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది ఇరు వర్గాలను శాంతింప చేసి అక్కడ నుంచి పంపించి వేయడంతో గొడవ సద్దుమణిగింది.



# కుల జన గణనకై ప్రచారోద్యమాన్ని నిర్వహించి హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

## సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్

కేసముద్రం ,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలకై పోరాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కుల జన గణనకై గ్రామాలలో ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తూ దేశంలో బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుల నిర్మూలన ఆచారాత్మక కార్యక్రమం సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ.. భారతదేశంలోని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావం సందర్భంగా దేశంలోని హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని కుల, లింగ వివక్షత దేశంలోని లౌకికవాదానికి, ప్రజాస్వామానికి వ్యతిరేకమని వాటి నిర్మూలన కోసం 1873 సెప్టెంబర్ 24న పూణేలో మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దళితులపై, ఆదివాసీ, ముస్లిం మైనారిటీ ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తున్న వారిని శిక్షించకుండా ప్రజలను పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తూ పరిపాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు.దళిత మహిళలపై అత్యాచారాలు,హత్యలు, దాడులు పెట్రేగిపోతున్నా వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో కుల జన గణన పై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ప్రజలకు బహిర్గతం చేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, బట్ట మేకల రాజు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్ కే జిలాని, సకినాల ఐలయ్య, ప్రవీణ్, యాదయ్య, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసి ఫారెస్ట్ ఉద్యోగి పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### తుడుందెబ్బ మండల అధ్యక్షులు ముత్యాలరావు



మంగపేట, సెప్టెంబర్ 28, సూర్య (మేజర్ న్యూస్):ఆదివాసి ఫారెస్ట్ ఉద్యోగి పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ మంగపేట మండల అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. 26-09-2024 రాత్రి 11:30కి తాడ్వాయి రేంజ్ లో అక్రమంగా జేసిబితో అడవిని ధ్వంసం చేస్తుండగా సమాచారం తెలుసుకున్న ఎఫ్ ఎస్ ఓ వినోద్, ఎఫ్ బిఓ శరత్ లు విధి నిర్వహణలో భాగంగా అక్కడికి వెళ్లి జేసిబి పనులు ఆపే ప్రయత్నం చేయడంతో ఇరువురిపై దాడి చేసి హత్య యత్న ప్రయత్నం చేసిన వారిపై వెంటనే ఎస్ సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మొక్కలతోనే మానవాళికి మనుగడ



మంగపేట, సెప్టెంబర్ 28, సూర్య(మేజర్ న్యూస్):మొక్కలతోనే మానవాళికి మనుగడ అని మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ అన్నారు. బుధవారం కళాశాల విద్యార్థులకు వృక్షాల యొక్క ప్రాముఖ్యతని వివరించారు. అనంతరం కళాశాలకు ముందు ఉన్న రోడ్డుకు ఇరువైపులా విద్యార్థుల చేత మొక్కలను నాటించినట్టు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లు మనుషులకు ప్రాణావాయువును అందిస్తూ పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. చెట్లు అంతరించి పోతో ఉష్ణోగ్రతలు పెరిగి జీవుల మనుగడకు సమస్యలు ఎదురవుతాయని వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయమును ప్రారంభించిన డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి



కేసముద్రం,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, అమీనాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయమును శనివారం డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం గ్రామంలో సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే పార్టీ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు.అందరం కలిసికట్టుగా ఉండి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మహేందర్ రెడ్డి కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై కేంద్రంలో ఉన్న బిజెపి కుట్రపూరితంగా వ్యవహరించడం సరైనది కాదని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, ఆరిద్రపు కుమారస్వామి,పోతుల రవి,మందుల కృష్ణమూర్తి, లాకావత్ బాలు నాయక్, కుమ్మగిరి మంజుల, భోగం రమాదేవి,సామల శ్రీనివాస్,కొనకటి మహేందర్, కొడారి నాగేంద్రబాబు, కడారి అజయ్, కాసు సతీష్, వేల్పుగొండ ఏలియా, సంఘ రమేష్,బానోతు రవి, కొనకటి యాకన్న, సింగిరెడ్డి వెంకటరెడ్డి, కుసుమ సాంబమూర్తి, సింగిరెడ్డి కృష్ణ, కొనకటి ఐలయ్య, కుక్కమూడి సురేష్, దేవానందం, వంతడుపుల సమ్మయ్య పాల్గొన్నారు

# ప్రపంచ రేబిస్ దినోత్సవం




### కోతులు కరిచిన వ్యాక్సిన్ తప్పనిసరిగా

### ప్రపంచ హార్ట్ డే సందర్భంగా

### ప్రజలకు గుండె సంబంధించిన సమస్యల గురించి అవగాహన

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

### రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు

### మెడికల్ ఆఫీసర్ -డాక్టర్ జ్యోతి

ఖానాపూరం సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం మరియు ప్రపంచ హార్ట్ డే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాల అవగాహన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ రేబిస్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న జరుపుతారని, ఈ దినోత్సవం యునైటెడ్ స్టేట్స్ లోని గ్లోబల్ అలయన్స్ ఫర్ రేబీస్ కంట్రోల్ సంస్థ నిర్వహిస్తుంది.ఈ సంస్థ ఈ దినోత్సవం రోజున రేబిస్ వ్యాధి నివారణ నియంత్రణకు సంబంధించి అవగాహన పెంచడం ,రేబిస్ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేయడం, అన్ని వర్గాల వ్యక్తులు, సంస్థలు కలిసి పనిచేయాలని ప్రజలకు ప్రేరణ ఇస్తుంది.రీబీస్ వ్యాధి వల్ల మరణాలు సంభవించ కుండ చూడడమే దీని ముఖ్య ఉద్దేశం పెంపుడు కుక్కలు ,వీధి కుక్కలు కర వడం వల్ల రేబిస్ వ్యాధి వస్తుంది కాబట్టి కాటుకు గురైన ప్రతి వ్యక్తి రేబిస్ వ్యాక్సిన్ అన్ని డోసులు వేసుకోవాలని,కోతులు కరిచిన కూడా వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని కుక్కలు కోతుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేబిస్ వ్యాక్సిన్ ఉందని తెలిపారు.పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. అట్లాగే ప్రతి సంవత్సరం వరల్ హార్ట్ డే ని సెప్టెంబర్ 29న ప్రపంచ హార్డ్ ఫెడరేషన్ నిర్వహిస్తుందని ఈరోజును జరుపుకునే ఉద్దేశం ప్రజలకు గుండె సంబంధించిన సమస్యల గురించి అవగాహన కల్పించడం, గుండెజబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలుగుండె సంబంధించిన సమస్యలను ఎలా నివారించుకోవాలో వాటి హెచ్చరికల గురించి వీటితో బాధపడుతున్న వారికి ఎలా సహాయం చేయాలో అనే విషయం ప్రజలకు తెలియ చేయడమే వరల్ హార్ట్ డే యొక్క ముఖ్య ఉద్దేశమని అని తెలిపారు ముఖ్యంగా బీపీ షుగర్ ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలని మెడిసిన్ తో పాటు పౌష్టిక ఆహారం మరియు వ్యాయామాలు నడక లాంటివి ప్రతిరోజు చేయడం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ డాక్టర్ రాకేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ దేవిక ఫార్మసిస్టు శ్రీనివాస చారి వైద్య సిబ్బంది.కనక లక్ష్మి గౌడిశాల భాస్కర్ రాంప్రసాద్ రెడ్డి జ్యోతి, ప్రతిభ, ఆశాలు సునీత, విజయ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# డయల్ 100 ఫోన్ కు వెంటనే స్పందించాలి

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ తొర్రూరు పోలీస్ స్టేషన్ సందర్శన

తొర్రూరు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పి ఎస్ అన్నారు. తొర్రుర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను శనివారం ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.






పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5 యస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ సీఐ జగదీష్, ఎస్.ఐలు ఉపేందర్, రామ్ జీ,ట్రైనీ ఎస్.ఐ కృష్ణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో వరి పంట పరిశీలన

## వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు

పరకాల రూరల్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలోని పల్లెబోయిన చేరాలు రైతు పొలాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి 'కాటంరాజు' పరిశీలించడం జరిగింది.వరి పొలాలు చిరు పొట్ట దశలో ఉన్నట్లయితే,(మోగి పురుగు) కాండం తొలిచే పురుగు సోకే అవకాశం ఉంటుంది.కావున రైతులు ముందు జాగ్రత్తగా ఒక లీటర్ నీటికి 2 ఎం ఎల్ ప్రోపినోపాసు మందు తీసుకొని వరి పొలానికి పిచికారి చేయాలని తెలిపారు. ఇలా చేసినట్లయితే మోగిపురుగును నివారించవచ్చు. వరి లో తెల్ల కంకులు రాకుండా, తాలుశాతం తగ్గి దిగుబడి పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున రైతులు జాగ్రత్త వహించాలని తెలియ జేశారు .

# ఏటూరునాగారంబ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి సైకిల్ బహూకరణ



ఏటూరు నాగారం. సెప్టెంబర్ 28.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం గ్రామం లోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం లో పేద విద్యార్థి అయినా పూస పల్లవి కి బ్లడ్ డోనర్స్ గౌరవ సభ్యులు బెల్లం శ్రీనివాస్ సహకారం తో సైకిల్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా విచ్చేసిన సాయి బాబా దేవాలయం చైర్మన్ ప్రభాకర్ బ్లడ్ డోనర్స్ గౌరవ సలహాదారులు ఖాజా పాషా విచ్చేసి విద్యార్థులకు పదవ తరగతి లో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న ఇద్దరు విద్యార్థులకు బహుమానం అందచేస్తాం అని అన్నారు. పేదవాడి జీవితాన్ని మార్చేది కేవలం చదువు మాత్రమే అని, చదువు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ మహమ్మద్ మున్నా, మల్యాల పవన్ చామర్తి కిషోర్, రాజేందర్, రోకేష్, రెడ్డి రామ్, కీలకత్తుల ప్రశాంత్ కేజీబీవీ ప్రత్యేక అధికారి మడే అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది శ్రీదేవి, రమాదేవి, స్వరూప, విజయ, వరలక్ష్మి, కౌసల్య, రమ్యకృష్ణ, రేఖరాణి, నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌడన్నలకు సేఫ్టీ మోకులు ఎంతో ఉపయోగకరం

## ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని సర్వాపురం, ద్వారకపేట ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో శనివారం గౌడ





వృత్తి దారులకు సేఫ్టీ మోకుల పంపిణీ చేశారు.నియోజకవర్గం లోని నర్సంపేట, నెక్కొండ ,చెన్నరావుపేట మండలాల్లో ని వివిధ గౌడ సంఘాల సభ్యులకు సంఘానికి రెండు చొప్పున శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి రక్షణ కవచాలను ఎక్సైజ్ అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రక్షణ కవచాలు గౌడన్నలకు ఎంతో ఉపయోగకరమని, గౌడ్ లు తాళ్ళు ఎక్కే క్రమంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని,ప్రతి తాటి చెట్లు ఎక్కే గౌడులందరికి ఈ సేఫ్టీ మోకులు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది,మూడు మండలాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# రామగుండం థర్మల్ ప్లాంట్ ను జెన్ కో ఆధ్వర్యంలోనే నిర్మించాలి

## కేటీపిపి ముందు నల్ల బ్యాడ్జీలతో ఇంజనీర్ల నిరసన

గణపురం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: రామగుండం థర్మల్ ప్లాంటు ను జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని శనివారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి ముందు ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం ప్లాంట్ నిర్మాణంలో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకునేది లేదని టీజీ జెన్ కో సింగరేణి ఆధ్వర్యంలో జాయింట్ వెంచర్ గా 1800 మెగావాట్ల ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయినా టీజీ జెన్ కో ద్వారానే రామగుండం థర్మల్ ప్లాంట్ (1800) నిర్మించాలని అసోసియేషన్ నేతలుఅన్నారు. ట్రాన్స్ కో అండ్ జెన్ కోలో రెగ్యు లర్ సీఎండీ లను నియమించాలని, విద్యుత్ సంస్థల్లో డైరె క్టర్ పోస్టులను వెంటనే నియమించాలని ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్ రిక్రూట్మెంట్ జాబ్ క్యాలెండరు ప్రకటించాలని, ఎన్ పిడిసిఎల్ కంపెనీలో అన్ యూజ్డ్ పోస్టు సంస్థకు అవసరమైన పోస్టు క్రియేట్ చేయాలని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని. వర్క్ లోడ్ ప్రకారం అడిషనల్ పోస్టు మంజూరు సాంక్షన్



చేయాలని, తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన జెన్ కో ద్వారానే పాల్వంచ పాత ప్లాంట్ స్థానంలో 1800 మెగా వాట్లు జెన్ కో ద్వారానే నిర్మించాలని, తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీ జెన్కో ద్వారానే కెటిపిపి (స్టేజ్ 3) 1800 మెగావాట్లు నిర్మించా లని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.





# తల్లిదండ్రుల కల సాకారమైన వేళా..!

ప్రభుత్వ కొలువును సాధించిన లింగాపురం యువకుడు మేరుగు శశిధర్

తొలి ప్రయత్నంలోనే గెజిటెడ్ ఉద్యోగం సాధించిన రైతు బిడ్డ

నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి

నీటిపారుదల శాఖ ఏఈఈగా ఉద్యోగం

ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు

అభినందిస్తున్న లింగాపురం గ్రామస్తులు

చెన్నారావుపేట సెప్టెంబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): తల్లిదండ్రుల కళను ఆ యువకుడు సాకారం చేశాడు. మట్టిని నమ్ముకుని వ్యవసాయం చేసిన ఆ కుటుం బానికి నీటి పారుదల శాఖలో గెజిటెడ్ ప్రభుత్వ కొలువును సాధించి పెట్టాడు. వారి కష్టాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి సర్కారు నౌకరిని సాధించాడు. అ మ్మానాన్నల ఆశయాన్నే లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం శ్రమించాడు. ప్రభుత్వ ఉద్యో గమే ధ్యేయంగా.. కన్న వారి కలలను నెరవేర్చాడు... మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన యువకుడు మేరుగు శశిధర్. వివరాల్లోకి వెళ్తే.. చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన మేరుగు ఎల్లయ్య-సుభద్ర ప్రమీలల దంపతులకు పవన్ కుమార్, శశిధర్ ఇద్దరు కుమారులు. పవన్ కుమార్ సేగర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ గా హైదరాబాద్ లో ఎలక్ట్రికల్ వెహికల్ బ్యాటరీ కంపెనిని నిర్వహిస్తున్నాడు. చిన్న కుమారుడు శశిధర్. ఇతను ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ పాఠశాలలో చదివాడు. ఇంటర్ ఎంపీసీ శ్రీవికాస్ జూనియర్ కళాశాల హనుమకొండలో, బీటెక్ సివిల్ ఇంజనీర్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో పూర్తి చేశాడు. 2022 వ సంవత్సరంలో బీటెక్ తృతీయ సంవత్సరం చేస్తుండగానే క్యాంపస్ ప్లేస్ మెంట్ లో విప్రో సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించాడు. అటు ఓ వైపు సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ కొలువు సాధించాలనే సంకల్పంతో ప్రయత్నాలను ముమ్మురం చేశాడు. 2022 వ సంవత్సరంలో టీఎస్ పీఎస్సీ ప్రభుత్వ కొలువులకు నోటిఫికేషన్ వేసింది. ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) పోస్టులకు దరఖాస్తు చేశాడు. అటు ఓవైపు సాఫ్ట్



వేర్ ఉద్యోగం చేస్తూనే ఉదయం, సాయంత్రం వేళలో పుస్తకాలతో కుస్తీ పట్టాడు. 2023 వ సంవత్సరం మే నెలలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షలను రాశాడు. ఆగస్టు 7 న విడుదల చేసిన ఫలితాలలో (ఏఈఈ) అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఏఈ) అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు రెండింటికీ ఎంపికయ్యాడు. చివరగా (ఏఈఈ) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గెజిటెడ్ పోస్టును ఎంపిక చేసుకున్నాడు. 26 గురువారం హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ జల్ సౌదలో హైదరాబాద్ డిప్యూటీ ఇంజనీరింగ్ చీఫ్ అనిత చేతుల మీదుగా ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన ఆర్డర్ కాపీని అందుకున్నాడు. 27న శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం సబ్ డివిజన్ నీటిపారుదల శాఖ విభాగంలో ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)గా పోస్టింగ్ ఇవ్వగా బాధ్యతలను చేపట్టాడు.దీంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, తోటి మిత్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, పలువురు ప్రభుత్వ కొలువును సాధించిన శశిధర్ ను అభినందిస్తున్నారు.

**తల్లిదండ్రుల కోరికను నెరవేర్చా మేరుగు శశిధర్**

తల్లిదండ్రులు మేరుగు ఎల్లయ్య-సుభద్ర ప్రమీలల కోరికను నెరవేర్చాను. మాకు 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు ఓవైపు వ్యవసాయం చేసుకుంటూ మరోవైపు కూలీ పనులకు వెళ్తూ చాలా కష్టపడి చదివించారు. మా అన్న పవన్ కుమార్ ప్రైవేట్ కంపెనిని నిర్వహిస్తున్నాడు. మా తల్లిదండ్రులు ఇద్దరు కుమారులలో ఎవరైనా ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం తప్పకుండా సాధించాలని చెప్పేవారు. వారి మాటను కాదనకుండా వారి కోరికను ఎలాగూ నెరవేర్చాలని చాలా కష్టపడి చదివాను. అనుకున్న లక్ష్యాన్ని ఎలాగూ సాధించాలనే తపనతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించా. నాకు చాలా సంతోషంగా ఉంది. మా తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## మండల విద్యాశాఖ అధికారిణికి అభినందన



మరిపెడ,సెప్టెంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల విద్యా శాఖ అధికారిణి గా బాధ్యతలు స్వీకరించిన గాదె.అనిత దేవిని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ నేతృత్వంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ బాధ్యులు గండి కరుణాకర్,దోమల లింగయ్య, సునీల్, బాయగాని. రాంమోహన్, గుగులోత్ వెంకన్న, గుండ్ల.వెంకన్న,సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



- పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనిది

- ప్రధానోపాధ్యాయులు అనంతరావు

మరిపెడ,సెప్టెంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని మరిపెడ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు అన్నారు.గాలివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలంగా పనిచేసి ఇటీవల బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు గుగులోతు వెంకన్న,లింగాల మహేష్ గౌడ్,ఫైజుద్దీన్,బాలు గార్లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అవిశ్రాంతంగా కృషి చేశారని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసిన ఉపాధ్యాయుల కృషి మరువలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,గాలివారిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకన్న,బి.మురళీధర్, వీరన్న, విద్యార్థినీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ కేసముద్రం ను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న



కేసముద్రం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న శనివారంకేసముద్రం వ్యవసాయ సహకార సంఘమును ఆకస్మిక తనిఖీ చేసి పి ఓ ఎస్ మిషన్ బాలన్స్, గోదాం బ్యాలెన్స్,స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు,బిల్ బుక్కులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ.. సొసైటీ నిర్వాహకులు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని,ఆధార్ బేస్ మీద మాత్రమే ఎరువులు సరఫరా చేయాలని,స్టాక్ బోర్డులు మెయింటెన్ చేయాలని,స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని,సంబంధిత స్టాకు వివరాలను ప్రతిరోజు మండల వ్యవసాధికారికి తెలియజేయాలని తెలిపారు.ప్రతి డీలరు ఎరువుల చట్టం 1985 ప్రకారం వ్యాపారం చేసుకోవాలని అన్నారు. ప్రతి రైతు తమకు కావలసిన ఎరువులను ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు.

## పురుగుమందుల వాడకంపై పారిజాత కంపెనీ అవగాహన సదస్సు

కమలాపూర్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో పారిజాత కంపెనీ వారి ఆధ్వర్యంలో పురుగు మందుల వాడకంపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం మిరప తోటలు నాటుతున్నారని ఇప్పటినుండే సరైన యాజమాన్య పద్ధతులతో మంచి దిగుబడిని పొందవచ్చునని,పత్తి,వరి పంటలలో తెగుళ్ళ నివారణకు పారిజాత కంపెనీలో సరికొత్త టెక్నాలజీతో రైతులకు తక్కువ ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్నామని కంపెనీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ప్రసన్నకుమార్ తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో కంపెనీ కరీంనగర్



జిల్లా టీం లీడర్ రాజేష్, స్థానిక డీలర్ మందోటి రాజు,కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు విజయవంతం

**- నేడు అంతర్జాతీయ హృదయ దినోత్సవం సందర్భంగా రోగులకు గుండెను ఎలా కాపాడుకోవాలనే అంశం పై అవగాహన**

**- ఆహారం లో ఉప్పు ఎంత తగ్గించుకుంటే గుండెకు అంతమంచిది**

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు**

కమలాపూర్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో పీహెచ్సి లో గ్రామపంచాయతీ కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు





వారి ఆరోగ్య పరిస్థితులను బట్టి అవసరమైతే రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. దీంతో పాటు సెప్టెంబర్ 29 న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులకు గుండెను ఆరోగ్యంగా ఎలా ఉంచుకోవాలో పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కాలంలో, వృద్ధులలోనే కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతోందని తెలిపారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలు అని పేర్కొన్నారు. శారీరక శ్రమ లేకపోవడం కూడా గుండె జబ్బులకు ప్రధాన కారణం అన్నారు. వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి 30 నిమిషాల శారీరక శ్రమను ప్రతిరోజూ చేయడం ద్వారా గుండె కాపాడుకోవచ్చు నని అలాగే శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుందని తద్వారా ఊబకాయం, రక్తపోటు, కొలెస్ట్రాల్ను నియంత్రిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ మాధవి, హెచ్ ఈ ఓ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ అమృత, నర్సింగ్ ఆఫీసర్ లు ప్రమీల, సంపూర్ణ, సుమిరా తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**సివిల్ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు**

చిట్యాల, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: సామాజిక ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులను వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఇంచార్జీ సూపరింటెండెంట్ డా. శ్రీకాంత్ తో పాటు వైద్య సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో లేక పోవడంతో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, చికిత్స అందజేయాలని వైద్యులకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సూచించారు. ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బందితో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, మొకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, బుర్ర శ్రీనివాస్, గంగాధరి రవీందర్, బుర్ర లక్ష్మణ్, గోపగాని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



చిట్యాల, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: మండలంలోని తిర్మలాపూర్, జడల్ పేట, నైన్ పాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన తోట ఎల్లయ్య, జడల పేట గ్రామానికి చెందిన గొర్రె రాజయ్య, నైన్ పాక గ్రామానికి చెందిన నాగుల శంకరయ్య, కంచర్ల చంద్రయ్య కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్, నల్ల దేవేందర్ రెడ్డి, మిన్నపురం రమేష్, గొర్రె మల్లేష్ ,సాంబయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): భారత దేశ స్వతంత్ర్య సమరయోధులు షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా నేతాజీ సేవా సమితి మానుకోట ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైల్వే స్టేషన్ నుందు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాటశైలి ఎన్నటికీ మరువలేనిది అని గుర్తు చేస్తూ స్వతంత్ర్య సమరయోధులను దేశ పౌరులు తప్పక స్మరించుకోవాలి అలాగే వారి ఆధ్వర్యంలో చేస్తున్న 22వ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, జాయింట్ సెక్రెటరీ గంగాధర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వకర్మ కౌశల్ యోజన దరఖాస్తుదారులకు రుణాలు వెంటనే ఇవ్వాలి

**భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాసు**



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఓబీసీ మోర్చ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాసు అధ్యక్షతన ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన చేతివృత్తులకు ఆర్థిక చైతన్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ కౌన్సిల్ యోజన అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకానికి దరఖాస్తు చేసి ఉన్నారు చేతివృత్తుల కుటుంబాలకు చెందినవారు దరఖాస్తుదారులు ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయలు బ్యాంకు వారు ఆర్థిక సహాయం అందించవలసిన అవసరం ఉన్నదని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అయితే లబ్ధిదారులు బ్యాంకును సంప్రదించినప్పుడు మీకు సిబిల్ స్కోర్ లేదు కాబట్టి మీకు మీకు ఇవ్వడానికి అవకాశం లేదు అనేటువంటి విషయాన్ని బ్యాంకు మేనేజర్లు తెలియజేస్తున్నట్లుగా కొంత సమాచారం ఉన్నందున దయచేసి లబ్ధిదారులు ఎవరైనా ఇలాంటి సందర్భం ఎదుర్కొన్నట్లయితే కచ్చితంగా బ్యాంకు మేనేజర్ ని సిబిల్ స్కోర్ లేదు కాబట్టే మీకు లోన్ మంజూరు చేయడం లేదు అని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వమని కోరారు. నిజంగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిబిల్ స్కోర్ అనేది ఉన్నట్లయితే వారు మీకు నిరభ్యంతరంగా రాసి ఇస్తారని సివిల్ స్కోర్ అనే ప్రస్తావన ప్రభుత్వ మార్గదర్శకాల్లో లేదు అనే విషయాన్ని మనందరం గ్రహించాలిని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో విశ్వ కర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ అక్కర సంపత్ కుమార్, చుక్కల నరేష్, వల్లాల ఉప్పలయ్య గౌడ్, బొమ్మగాణి శ్రీనివాసు, గుండ్ల పల్లి రాములు, అనంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇనుగుర్తి నుండి భారతదేశానికి వాలీబాల్ కెప్టెన్ అందించిన గొప్ప వ్యక్తి కొమురయ్య

ఇనుగుర్తి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్(సూర్య): ఇనుగుర్తి నుండి జాతీయ, అంతర్జాతీయ,క్రీడాకారులను దేశానికి అందించిన అభినవ ద్రోణాచార్యుడు వాలీబాల్ కోచ్ కందునూరి కొమురయ్య 12 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత మాజీ వాలీబాల్ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ మాట్లాడుతూ ఇనుగుర్తి గ్రామానికి చెందిన కందునూరి జానమ్మ,పుల్లయ్య దంపతులకు మూడో కుమారుడు కొమురయ్య.అతనికి చిన్ననాటి నుంచి క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది.గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి వున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని తపనతో నిర్విరామంగా కృషి చేశారు.కొమురయ్య 1973 సంవత్సరంలో ఇనుగుర్తి లో వాలీబాల్ శిక్షణ తరగతులు ప్రారంభించి యువకులను క్రీడల పైన ఆసక్తి పెంచేలా చేశారు.అలా క్రీడాకారులను దాదాపుగా 50 మందికి పైగా జాతీయ



స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు.అందులో భాగంగా తీర్చిదిద్దిన వారిలో ఒక్కరిని భారత దేశ వాలీబాల్ కెప్టెన్ గా తయారు చేశారు.100 మందికి పైగా క్రీడా కోటలో ప్రభుత్వ కొలువులు కూడా సాధించారని అన్నారు.అదేవిధంగా తన ఆశయాలను కొనసాగించాలని,నేటి యువతకు వాలీబాల్ కోచ్ కొమురయ్యను ఆదర్శంగా తీసుకోని తన అడుగు జాడల్లో నడవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్ద వెంకన్న,వద్దిరాజు దేవేందర్,కన్నా సాంబయ్య,పిఈటి రాజేందర్,రవీంద్ర చారి,శ్రీనివాస్,వినయ్ బాబు,బొబ్బిలి వెంకన్న,బూర జంపయ్య,వేమన్ రెడ్డి,పరుపాటి రాజేందర్ రెడ్డి,కందునూరి వెంకన్న,పోతుల ఉప్పల్ రెడ్డి,శీలం రాజిరెడ్డి,బొబ్బిలి వెంకటరెడ్డి,తమ్మడపల్లి కుమార్, బేతమల్ల చంద్రయ్య,గండు నాగన్న తో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## ఇరు పక్షాలు రాజీపడితే... ఇరుపక్షాలు గెలిచినట్లే

## సురేష్ ,సీనియర్ సివిల్ జడ్జి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ కోర్టు ఆవరణలో ఇన్ ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. రవీంద్రశర్మ అదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసును రాజీ చేసుకోడంవలన ఇరుపక్షాలు గెలిచినట్లేనని అదే కోర్టులో జడ్జిమెంట్ వస్తే ఒక పక్షమే గెలుస్తుందని, మరోపక్షం ఓడిపోతుందని, ఓడిపోయినోడు కోర్టులో ఏడిస్తే, గెలిచినోడు ఇంటికిపోయి ఏడుస్తాడని సామెత అందుకనే లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకుని ప్రశాంతమైన జీవితం గడపాలని సీనియర్ సివిల్






జడ్జి సురేష్ చెప్పారు. వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు,చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా కోర్ట్ పరిపాలనధికారి క్రాంతికుమార్, న్యాయవాదులు,పోలీసు అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.



## గుర్రం జాషువా దేశం గర్వించదగ్గ మహాకవి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువా 129వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గుర్రం జాషువా దేశం గర్వించదగ్గ మహాకవి అని వారు సృష్టించిన అనేక రచనలలోని అంతరార్ధాన్ని తమ ప్రసంగంలో విశ్లేషించారు. అస్పృశ్యత - పేదరికం వారి రచనలకు పునాదులు వేశాయని కాబట్టి ఇలాంటి మహాకవుల రచనలు మనకు స్ఫూర్తిదాయకమని, వాటిని విద్యార్థిని, విద్యార్థులు చదవాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్, అధ్యాపకులు బి శ్రీనివాస్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ ఏ.అన్నపూర్ణ,డాక్టర్ బి యం.వినోద్ కుమార్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ ఎన్ ప్రభావతి దేవి, డాక్టర్ పి ఉపేందర్, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్,ఆర్ పూజిత, , బి వంశీ, డి ఎస్ రామన్న,విద్యార్థిని విద్యార్థులు హాజరై అక్షర నివాళులు అర్పించారు.

## డి.ఎస్.పి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా

## చుక్క రత్నాకర్ మహారాజ్



పరకాల రూరల్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: నడి కూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన చుక్క రత్నాకర్ మహారాజ్ ను ధర్మరాజు సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పార్టీ జెండా దిమ్మెలు శిలాఫలకాల పరిరక్షణ కమిటీ స్టేట్ ఇన్చార్జిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారాదన్ మహారాజ్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. చుక్క రత్నాకర్ మహారాజ్ డి.ఎస్.పి ఉద్యమ ప్రస్థానం గత 15 సంవత్సరాల నుండి విశారదన్ మహరాజ్ నాయకత్వంలో ఉద్యమ, మరియు పార్టీ ఆదేశాల ప్రకారం నియమ నిబంధనలకు లోబడి క్రమశిక్షణతో జిల్లాలో పనిచేసి పార్టీని విస్తరించిన పనిని గుర్తించి పదవి కట్టబెట్టడం జరిగిందని తెలిపారు. రత్నాకర్ మహారాజ్ కి డీఎస్పీ మండల కన్వీనర్ కోడిపాక ప్రతాప్ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుస్స తిరుపతి, మేకల ప్రవీణ్, దినేష్, క్రాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జూకల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




చిట్యాల సెప్టెంబర్, 28, మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ గ్రామంలో శ్రీ శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ జూకల్ గ్రామంలో హన్మకొండ కు చెందిన శ్రీ శరణ్య హాస్పిటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేసి సేవలు అందించిన హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే కు పూల బొకేలు ఇచ్చి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శరణ్య వైద్యులు బి వి రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులు మధు వంశీకృష్ణ, మూల శంకర్ గౌడ్,దొడ్డి కిష్టయ్య, పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, దొంతి రాంరెడ్డి, గడ్డం కొమురయ్య, ఏకు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ లో పాల్గొన్న సత్య పాల్ రెడ్డి



శాయంపేట,సెప్టెంబర్ 28,( సూర్య న్యూస్ ) : ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాసాని సాంబయ్య దశదినకర్మ శనివారం మండల కేంద్రంలో జరగడంతో బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన వెంట రాయరాకుల మొగిలి,నరహరిశెట్టి రామకృష్ణ,ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, వనం దేవరాజు,కొత్తపల్లి శ్రీకాంత్, కోమటి రాజశేఖర్, బాసానీ నవీన్, కడారి చంద్రమౌళి, తదితరులుఉన్నారు.

## అఖిల భారత పద్మశాలి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా కృష్ణ ప్రసాద్

### కృష్ణ ప్రసాద్ కి నియామక పత్రాలు అందజేసిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం



కమలాపూర్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా అఖిలభారత యువజన విభాగం అధ్యక్షునిగా కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణ ప్రసాద్ నియమిస్తూ అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపెల్లిగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసిన పోరండ్ల కృష్ణ ప్రసాద్ గత రాజకీయ అనుభవంను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి యువజన విభాగాన్ని బలోపేతం చేయడానికి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. నూతనంగా అధ్యక్షునిగా నియమితులైన అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్,రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్ , ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్,పోరండ్ల రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలీల సమస్యల సాధన కోసం కుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## మృతుల కుటుంబాలకు గండ్ర పరామర్శ



శాయంపేట, సెప్టెంబర్ 28, ( సూర్య న్యూస్) : మండలములో ని మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దూదిపాల ఆదిరెడ్డి, సిరిపురం అనసూర్య కుటుంబాలను శనివారంభూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, నాయకులు దూదిపాల రాజిరెడ్డి, సునీత సాంబ రెడ్డి, మోతే సమ్మయ్య, చల్ల నరసింహారెడ్డి, నూనె కిరణ్,మారేపల్లి మోహన్, తైలంపల్లి కరణ్ బాబు, కొమ్ముల శివ, విజయ్, సంతోష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలి

### మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి

శాయంపేట, సెప్టెంబర్ 28,(సూర్య న్యూస్ ) : బీఆరెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి గ్రామస్థాయిలో నాయకులు ఐక్యతతో పనిచేయాలని మాజీ ఎంపిపి మెతుకు తిరుపతి రెడ్డి పిలిపునిచ్చారు. మండలంలోని అప్పయ్యపల్లె , నేరేడుపల్లె కాట్రపల్లి గ్రామాలలో శనివారం స్థానిక నాయకులతో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బహుపతానికి కృషిచేసి ఎక్కువ స్థానాలను గెలుచుకునే విధంగా బీఆర్ఎస్ జండాను ఎగరవేయాలనికార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, గడిపే విజయ విజయ్, మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్మల శివ, నాయకులు ఘంట శ్యామ్ సుందర్ రెడ్డి, మారేపల్లి మోహన్, కరణ్ బాబు,నమితబాజి అశోక్, సంజీవరావు,బెరుకు రాకేష్, ఎలీషా, భాస్కర్, మధు, శంకర్, శ్రీను, బిక్షపతి, రవి, చంద్రమౌళితదితరులు పాల్గొన్నారు.

## పౌనకల్ లో స్వచ్ఛత ఈ సేవ



దుగ్గొండి, సెప్టెంబర్ 28( మేజర్ న్యూస్): మండలంలోని పౌన కల్ గ్రామంలో శనివారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఫీల్ బ్యాంకు ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ వాడకం మానేయాలని స్టీలు పాత్రలు మాత్రమే ఉపయోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జి కవిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్



రఘునాథపల్లి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య:-మండల కేంద్రంలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి 8:00 వరకు స్టేషన్ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐలు నరేష్ శ్రావణులు పాల్గొని బెల్ట్ షాపులు, కిరాణా, పాన్ షాప్, వాహనాలను తనిఖీ చేశారు. 20 వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని నాలుగు వాహనాలను సీజ్ చేశారు. చెరుకు రాజు తండ్రి చంద్రయ్య వద్ద సుమారు 3900 రూపాయల మద్యం మరియు యాద రాములు వద్ద 5840 రూపాయల మద్యం 2400 రూపాయల విలువచేసే గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ బీమ్ శర్మ మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టడానికి ప్రజలు వారి నివాసాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు వాహనదారులు మద్యం సేవించి, అతివేగంతో, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు సుమారు వందమంది వరకు పాల్గొన్నారు.






## 45 రోజులు వెయ్యి కిలోమీటర్ల ఛాలెంజ్ కంప్లీట్ చేసిన మడికొండ హెడ్ కానిస్టేబుల్




కాజీపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి జయరాజ్ 45 రోజులు సైక్లింగ్ చేసి వెయ్యి కిలోమీటర్ల ఛాలెంజ్ని ముగించాడు. ఇందుకుగాను ఏజే పెడిల్స్ బాలసముద్రం వారు నిర్వహించిన ఛాలెంజ్ను అధిగమించిన జయరాజుకి మెడల్ మరియు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజ్ పనిచేస్తున్న మడికొండ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషన్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మరియు తోటి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ ప్రసంశించడం జరిగింది.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి




శాయంపేట, సెప్టెంబర్ 28,( సూర్య న్యూస్) : అన్ని దానాలలో కెల్లా రక్తదానం మహా గొప్పదని, రక్తదానం చేసి ఎదుటివారి ప్రాణాలను కాపాడవచ్చు అని తీన్మార్ జయ్ అన్నారు. శనివారం మండలంలోని సూర్య నాయక్ తండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఆజ్మీర కృష్ణ, భూక్య విజేందర్, రాజేష్, సునీల్, మాజీ ఎంపీటీసీ గౌస్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశ వర్కర్ సువర్ణ, పంచాయతీ కార్యదర్శి తిరుత్తమ, నాగరాజు, నవీన్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న మాదిగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన దళిత నాయకులు

వర్ధన్నపేట సెప్టెంబర్28(మేజర్ న్యూస్ సూర్య); వర్తనపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో మాదిగ సంఘల జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలోని మాదిగ నాయకులు వివిధ ప్రజాసంఘం కుల సంఘాల మాదిగ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై అనుకూలమైన తీర్పు ఇవ్వడంతో కొంతమంది మాల నాయకులు ప్రజాప్రతి నిధులు చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అదేవిధంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాదిగల పై చేసిన అనుచిత వాక్యాలకు మందకృష్ణ మాదిగ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని తెలియజేస్తూ ఈనెల 30వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 500 మందితో నిరసన సభ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

మాదిగ నాయకులు మాట్లాడుతూగత అసెంబ్లీ ఎన్నికల్లో నిజానికి మాదిగ జాతి ఓటు వేసింది నీకు కాదు కాంగ్రెస్ పార్టీ కి అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి మాదిగ బిడ్డల సిట్ ని ఎత్తుకెళ్లిన దొంగవు నీవు మాదిగ బిడ్డలు తిండికి ఉన్న లేకున్నా వాడ వాడన భారతరత్న మహా నేత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించే జాతి బిడ్డలు గుర్తుపెట్టుకోండి ఎమ్మెల్యే నాగరాజు మాదిగ బిడ్డలు మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వకుండా చేస్తారు పోలీస్ ఉద్యోగి గా పనిచేసి లాండ్ ఆర్డర్ పై అవగాహన లేని నువ్వు సుప్రీంకోర్టు తీర్పు ధిక్కరించి విధంగా మీరు మాలలను ఉసిగొల్పడం కరెక్ట్ కాదన్నారు ప్రజాక్షేత్రంలో మీరు ఎమ్మెల్యే గా ఉన్నారు కానీ రాష్ట్రంలో మాజీ ఎమ్మెల్యే లు కావొచ్చు,మాజీ ఎమ్మెల్యే లు కావొచ్చు ఏనాడు జాతులమధ్య వైరుధ్యాలు పెట్టిన దాఖలాలైతే లేవు కానీ మీరు ప్రజాక్షేత్రంలో లేరు కాబట్టి కులాల మధ్య అందులోను మాదిగ మాలల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వ్యక్తివి నువ్వు మాదిగ జాతిని గ్రామ గ్రామన చైతన్య పరిచి ఎమ్మెల్యే నాగరాజును అడ్డుకుంటాం.మాదిగ జాతిని విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఇకనుండైన పూర్తి పరిణతో మాట్లాడాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేస్తుందనే పూర్తి నమ్మకం తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు ఉందని అన్నారు నీలాంటి ఒక్కరిద్దరూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినంత మాత్రాన వర్గీకరణ ఆపడం ఎవరివల్ల కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం దళిత నాయకులు మిద్దెపాక రవీందర్,జన్ను రాజు,కంజర్ల రవి,వల్లందాసు కుమార్,జన్ను రాములు,తుల్లా కుమారస్వామి, జక్కి శ్రీకాంత్,శ్రీనివాస్, మహేష్, అంజయ్య, ఎల్లయ్య, వివేకానంద,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

